నివాసాల మధ్య ప్రైవేట్ హాస్టళ్లను అడ్డుకోవాలి



వినోద్‌కుమార్ గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఈడబ్ల్యూఎస్ నివాసితులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): నివాసాల మధ్య ప్రైవేట్ హాస్టల్స్ రాకుండా అడ్డుకోవాలని ఈడబ్ల్యూఎస్ నివాసితులు శనివారం బీజేపీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గల్లీలకు అంబులెన్స్, క్యాబ్, వాటర్ ట్యాంకర్ వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని బీజేపీ తరఫున అధికారులపై ఒత్తిడి తేవాలని కోరారు. 66 గజాల్లో నివాసం ఉంటున్న మాకు అండగా నిలవాలని, హాస్టల్స్‌కు ఇచ్చే భవనాల ముందు నిరసన తెలిపినా అధికార యంత్రాంగం, రాజకీయ నాయకుల అండదండలతో ప్రైవేట్ హాస్టల్స్ వెలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, సాంబశివరాజు, ప్రసాద్ రాజు, ఏవీ రాజు, హర్షవర్ధన్, దినేష్‌రెడ్డి, బుజ్జి, వరప్రసాద్, సాంబశివరావు, నాగేశ్వర్, సుబ్బారావు తదితరులు ఉన్నారు.

నేడు బ్రాహ్మణ వన భోజనాలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం బ్రాహ్మణ సేవాసంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం కేపీహెచ్‌బీలో కార్తీక వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ప్రతినిధి కోదండ రామయ్య తెలిపారు. ఏడోఫేజ్‌లోని గౌరీ సహిత నీలకంఠేశ్వర, పెద్దమ్మతల్లి ఆలయాల మధ్య ఉన్న స్థలంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కుల సభ్యుల సమావేశం, వనభోజనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. బ్రాహ్మణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు కమ్మ సంఘం కార్తీక వన భోజనాలు

హైదర్‌నగర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమ్మ సంఘం సమన్వయకర్త పిన్నమనేని రాధాకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం కోసం మియాపూర్ మెట్రో స్టేషన్ పక్కన మహీంద్రా షోరూం వెనుక ఉన్న స్థలంలో ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు కొనసాగుతుందని, వివిధ రంగాలకు చెందిన కమ్మ ప్రముఖులు ప్రసంగిస్తారని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ వనభోజనాల్లో కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ కాలనీ, మియాపూర్, ప్రగతినగర్‌తో పాటు పరిసర ప్రాంత కాలనీ వాసులు పాల్గొని విజయవంతం చేయాలని కమ్మసంఘం సభ్యులు నిమ్మగడ్డ తిలక్, కిలారు శ్రీనివాసబాబు, వేజెండ్ల కిషోర్‌బాబు, వేమూరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి లక్ష్మి, నారాయణ కోరారు.



రెడ్డి సంఘం వనభోజనాల కార్యక్రమంలో పాటలు పాడుతున్న నర్సిరెడ్డి

సందడిగా రెడ్డి సంఘం వన భోజనాలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఏటీఆర్ రెడ్డి సంఘం కార్తీక వనభోజనాలు శనివారం హౌసింగ్ బోర్డు ఫంక్షన్ హాల్లో సందడిగా జరిగాయి. నల్గొండ గద్దర్ నర్సిరెడ్డి పాడిన పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రభుత్వ రంగంలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వారిని సత్కరించారు. ఐక్యంగా ఉంటూ రెడ్డి సంఘంలోని వెనుకబడిన వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేయాలని తీర్మానించారు.

ఏఐ నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలి

● ఓయూ జాతీయ సదస్సులో వక్తలు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్ తరాలకు ఏఐ లిటరసీ అవసరమని, బోధకులు కూడా ఏఐ నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ ఫైనార్టీస్ సెల్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా "ట్రాన్స్‌ఫార్మింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ ఇన్ ది ఎరా ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్" అనే అంశంపై శనివారం జాతీయ సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మాజీ ఐఏఎస్ డా.ఎ.అశోక్, హెచ్‌సీయూ ప్రొఫెసర్ సల్మాన్ అబ్దుల్ మొయిజ్, వి-ఇన్‌స్పైర్ సీఈఓ డా. అబ్దుల్‌వాసీ మొహమ్మద్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యారంగంలో జరుగుతున్న డిజిటల్ మార్పులు, అంతర్జాతీయ అనుసంధానం, ఏఐ ప్రభావం నేపథ్యంలో నూతన విద్యా విధానాలు సమాజానికి, విద్యార్థులకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. సదస్సులో 150 మంది పైగా అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. యూసీఎస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. ప్రభాకర్, విద్యా నిపుణురాలు మోసీనా మీర్జా, డైరెక్టర్లు ప్రొఫెసర్ మల్లప్ప లింగప్ప, ప్రొఫెసర్ ఐ.డైసీ, డా.జి.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 37, వంకాయ 45, బెండకాయ 55, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 40, కాకరకాయ 45, బీరకాయ 55, క్యాబేజీ 21, బీన్స్ 50, క్యారెట్ 60, గోబి పువ్వు 30, దొండకాయ 60, చిక్కుడు కాయ 65, గోరు చిక్కుడు 65, బీట్‌రూట్ 33, క్యాప్సికం 50, ఆలుగడ్డ 28, కీర 23, దోసకాయ 23, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 60, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింత పండు 180, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



అయ్యప్పస్వామి పడిపూజ

మూసాపేట్ ప్రగతినగర్‌లో తూము మనోజ్‌కుమార్ పటేల్, పావని దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గురుస్వామి వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు. - కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి)



కేపీహెచ్‌బీ ఐదోఫేజ్‌లో ఒకవైపు సీసీ, మరోవైపు బీటీ ఉన్న రహదారి





అధ్వానంగా తయారైన బీటీ రోడ్డులోని కొంత భాగం

ఒక వైపు సీసీ.. మరో వైపు బీటీ

గుంతలు పడినా ప్యాచ్‌వర్క్ చేయని అధికారులు

బీటీని తొలగించి సీసీ వేయాలంటున్న వాహనదారులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ఒకటే. ఒక వైపు బీటీ.. మరోవైపు సీసీ. ఇదేంటి అనుకుంటున్నారా? మీరు చదువుతుంది నిజమే. కేపీహెచ్‌బీ ఐదోఫేజ్‌లో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డులో వాహనాలు రయ్ రయ్ మంటూ సాగుతుండగా.. అదే రోడ్డులో మరోవైపు గుంతల్లో పడిలేస్తూ నెమ్మదిగా కదులుతున్నాయి. నెక్సస్ మాల్ చౌరస్తా నుంచి డీమార్ట్ వెళ్లే మార్గం ఇది. ఇక్కడ సుమారు 300 అడుగుల మేర పాడైన బీటీ తొలగించి సీసీ వేశారు. మరోవైపు గుంతలు పడినా కనీసం ప్యాచ్ వర్క్ కూడా లేదు. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. వెంటనే అటువైపు కూడా బీటీ తీసేసి సీసీ వేయాలని వాహనదారులు కోరుతున్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

● ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న బాలకిష్టారెడ్డి, వేదికపై రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగేంద్ర తదితరులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్ తరాల బాగుకోసం పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు. రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు' అంశంపై శనివారం జేఎన్‌టీయూలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై ఎన్నో అవగాహన కార్యక్రమాలు జరిగాయని, ఇకపై 'వాక్ టు యాక్షన్' మోడల్‌తో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రధానంగా విశ్వవిద్యాలయాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటు చేసి పర్యావరణాన్ని మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చలు, పరిశోధనలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. 2047 నాటికి లక్ష్యాలను సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగేంద్ర మాట్లాడుతూ.. తెలంగాణ అంతటా వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఎస్‌డీజీ ల్యాబ్‌లు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటు చేసేందుకు ఉన్నత విద్యామండలి, జేఎన్‌టీయూతో కలిసి పని చేస్తామన్నారు. అనంతరం రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ ఇటీవల నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన వాక్‌థాన్‌లో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కామాక్షిప్రసాద్, పర్యావరణ వేత్తలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



సీఎం సహాయనిధి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

హైదర్‌నగర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళినగర్ కాలనీకి చెందిన మదపతి దివ్యకు మంజూరైన రూ.2.75లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని, అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్రిక్ శ్రీనివాస్, అనిల్ కావూరి, జిల్లా గణేష్, ఎల్లం నాయుడు, శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి..

కొండాపూర్ డివిజన్ మాధవహిల్స్ కాలనీ వాసులు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీని వివేకానందనగర్‌లోని ఆయన కార్యాలయంలో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరలో కాలనీలో పర్యటిస్తానని, రోడ్డు పనులను ప్రారంభిస్తామని చెప్పారు. కాలనీలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, అవసరం ఉన్న చోట రోడ్లు, యూజీడీ పైపులైను ఏర్పాటు చేస్తామని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీనివాస్, వెంకటేష్, రమేష్, చందు పాల్గొన్నారు.

మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలి



డివిజన్ సమస్యలను అధికారులకు వివరిస్తున్న కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్‌పల్లి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్ పరిధిలో మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ జలమండలి అధికారులను కోరారు. శుక్రవారం జలమండలి కార్యాలయానికి వెళ్లి అధికారి సలోమీకి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను వివరించారు. మూసాపేట ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అవసరమైన చోట యూజీడీ పైప్‌లైన్‌లు వేయాలని కోరారు. రోడ్లపై ఎక్కడా మురుగునీరు పారకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మ్యాన్‌హోళ్లు పొంగకుండా చూడాలన్నారు. సమస్యల కార్యక్రమంలో డివిజన్ నాయకులు రవిగౌడ్, కృష్ణయాదవ్, శ్రీనివాస్‌గౌడ్, జయకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

రెడీమిక్స్ లారీ ఢీకొని మహిళ మృతి

నిజాంపేట్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): రెడీమిక్స్ కాంక్రీట్ (ఆర్ఎంసీ) లారీ ఢీకొని మహిళా ఉద్యోగి మృతి చెందిన ఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నగర శివారులోని నల్లగండ్లలో నివాసముంటున్న ఉదయ్ కిషోర్, చొప్పల్లి తేజశ్విని(34) దంపతులు ప్రైవేట్ ఉద్యోగులు. బాచుపల్లిలోని రెడ్డి ల్యాబ్స్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న తేజశ్విని రోజూ ఉదయం 8 గంటలకు డ్యూటీకి వెళ్లి సాయంత్రం 6 గంటలకు ఇంటికి తిరిగి వస్తుంది. రోజు మాదిరిగానే శనివారం ఉదయం 8 గంటలకు స్కూటీపై డ్యూటీకి బయలుదేరింది. 8.30 గంటలకు బొల్లారం చౌరస్తా వద్దకు రాగానే వెనుక నుంచి దూసుకొచ్చిన రెడీమిక్స్ కాంక్రీట్ లారీ(టీజీ 15 టీ 1803) ఆమెకు ఎడమవైపు నుంచి ఓవర్ టేక్ చేస్తూ ఢీకొట్టింది. తేజశ్విని పై నుంచి లారీ టైర్లు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న భర్త ఘటనా స్థలానికి చేరుకొని పోలీసుకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ప్రమాదానికి కారణమైన డ్రైవర్ నజీముద్దీన్ మజుందార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈవీఎంల ట్యాంపరింగ్‌తోనే బిహార్‌లో ఎన్‌డీఏ గెలుపు

బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలి

ఆర్‌పీఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ భీమ్‌రావు యశ్వంత్ అంబేడ్కర్

బర్కత్‌పుర, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయడం వల్లనే బిహార్ ఎన్నికల్లో ఎన్‌డీఏ విజయం సాధించిందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (భీమ్‌రావ్ అంబేడ్కర్) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ భీమ్‌రావు యశ్వంత్ అంబేడ్కర్ ఆరోపించారు. ఈవీఎంలను రద్దు చేసి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆధార్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని ఆరోపించారు.

రాజ్యాంగాన్ని ప్రజా స్వామ్య విలువలను పరిరక్షించడానికి ఈవీఎంలను రద్దు చేయాలనే డిమాండ్‌తో దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నామని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా డిసెంబర్‌లో ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ బహిరంగ సభ, జనవరి 3న హైదరాబాద్‌లో, నవంబర్ 21న చెన్నైలో సభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆధార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శేషగిరి రావు గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణలో సామాజిక న్యాయం సాధించడానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ బీసీలు ఏకమై బహుజన రాజ్యాన్ని స్థాపిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, ఆధార్‌పార్టీ నేతలు బుడ్డయ్య, వెంకటేశ్వర్‌లు, సావగాని మణి, నవీన్ కుమార్, ఎంఎం గౌడ్, గోపీనాథ్, వేముల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్

మియాపూర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): రాత్రి వేళల్లో ఇండ్లు, బార్ షాప్, పార్కింగ్ ప్రాంతాలలో వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. డీఐ రమేష్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ న్యూ హఫీజ్‌పేట్ ప్రేమ్‌నగర్ కాలనీకి చెందిన ఉప్పాలా ఆనంద్ అలియాస్ అనంతి(35) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతడు 2011 నుంచి వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్నాడు. సైబరాబాద్, సంగారెడ్డి పరిధిలోని చందానగర్, మియాపూర్, షాద్‌నగర్, రాజేంద్రనగర్, బాచుపల్లి, అమీన్‌పూర్, ఆర్‌సీ పురం, పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆనంద్‌పై 25 కేసులు నమోదయ్యాయి. పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. ఈ క్రమంలో మియాపూర్‌లోని ఓ బార్‌లో ఈ నెల 12న తెల్లవారుజామున షైకప్పు కట్ చేసి లోపలికి చొరబడ్డాడు. రూ.5 వేలు నగదు, 5 మద్యం సీసాలు ఎత్తుకెళ్లాడు. బార్ యజమాని ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆనంద్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనానికి పాల్పనట్లు అంగీకరించాడు. ఆనంద్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. చోరీ సమయంలో మాస్క్ వేసుకొని బార్‌లోకి చొరబడిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. దొంగ కదలికలు, కాలి బొటన వేలి ఆధారంగా దొంగను కనిపెట్టిన హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్‌కుమార్‌ను ఏసీపీ శ్రీనివాస్ కుమార్, సీఐ శివప్రసాద్ అభినందించారు.



కేపీహెచ్‌బీలో ర్యాలీ నిర్వహిస్తున్న ఛత్రపతి ధర్మ రక్షణ సేన సభ్యులు

ఉగ్రదాడి నిందితులను కఠినంగా శిక్షించాలి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో ఉగ్రదాడిలో అసువులు బాసిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఛత్రపతి ధర్మ రక్షణ సేన వ్యవస్థాపకుడు కర్ర వేణుగోపాల్ అన్నారు. ఈ మేరకు శనివారం సాయంత్రం కేపీహెచ్‌బీలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఉగ్రదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, దేశం విడిచి వెళ్లిపోయేలా తరిమికొట్టాలన్నారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు కూడా సహకారం అందించాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ సంబరాలు



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆ పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి టెంపుల్ బస్టాపులో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. రానున్న గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుభి మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి)

సైబరాబాద్‌లో 140 డెకాయ్ ఆపరేషన్లు

హైదరాబాద్ సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో 140 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి పలువురిని అదుపులోకి తీసుకున్నామని సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె.సృజన తెలిపారు. సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 14 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని, పబ్లిక్ ప్రదేశాల్లో మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన 87 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 82 మందిపై పిటీ కేసులు నమోదు చేయగా, మిగిలిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించామని డీసీపీ తెలిపారు. మహిళల నుంచి వచ్చిన 14 ఫిర్యాదులను షీ టీమ్స్ తీసుకొని, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ల ద్వారా భార్యాభర్తల మధ్య ఉన్న వివాదాలను పరిష్కరించామని, సుమారు 28 కుటుంబాలకు కౌన్సెలింగ్ నిర్వహించి కలిసి ఉండేలా కృషి చేశామని చెప్పారు. అవగాహన కార్యక్రమాల్లో భాగంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీమ్స్‌ల నుంచి 304 మంది పాల్గొన్నారు. మానవ అక్రమ రవాణా (హ్యూమన్, చైల్డ్ ట్రాఫికింగ్), ఈవ్ టీజింగ్, సామాజిక మాధ్యమాల్లో వేధింపులు, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మికత్వం, స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్, సైబర్ మోసాలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

నకిలీ డెత్ సర్టిఫికెట్‌తో ప్లాట్ రిజిస్ట్రేషన్

● కబ్జాకు యత్నం.. అరెస్టు



అరెస్టైన నిందితులు

ఉప్పల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): నకిలీ డాక్యుమెంట్లతో ప్లాటును రిజిస్ట్రేషన్ చేయించుకొని కబ్జా చేసేందుకు యత్నించిన ముఠా సభ్యులను ఉప్పల్ పోలీసులు శుక్రవారం రాత్రి అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు. ఉప్పల్ పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... ఎల్‌బీ నగర్ కొత్తపేటలో నివాసముండే వియజకుమారికి 1993లో తన పుట్టింటివారు కట్నం కింద ఉప్పల్ సాయిబాబా కాలనీలో 200 గజాల ప్లాటును బహుమతిగా ఇచ్చారు. ఖాళీగా ఉన్న ఆ ప్లాటుపై కబ్జా దారుల కన్నుపడింది. పథకం ప్రకారం ప్లాటు యజమాని చనిపోయినట్లుగా నకిలీ డెత్ సర్టిఫికెట్ తయారుచేసి ఆమెకు వారసురాలిగా ఆమె కూతురు రమ్య ఉన్నట్లుగా నకిలీ వ్యక్తిని సిద్ధం చేసి ఆమె పేరుతో వారసురాలి సర్టిఫికెట్ తయారు చేశారు. రమ్య నుంచి ఆ ప్లాటును ఉప్పల్‌కు చెందిన రచల వెంకటరమణ పేరు మీదకు ఆ తర్వాత రంగ సతీష్‌గౌడ్ పేరు మీదకు ఉప్పల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించారు. ఆ ప్లాటులో మరో 100 గజాల స్థలాన్ని చాకలి లక్ష్మిదేవికి అమ్మారు. దీంతో ఆమె ప్లాటు వద్దకు వెళ్లే సరికి ప్లాటు అసలు యజమాని అక్కడకు చేరుకోవడంలో తాను మోసపోయిన విషయాన్ని తెలుసుకొని న్యాయం కోసం ఆమె ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసి ముగ్గురి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. ఇదే ముగ్గురు కలిసి గతంలో అనురాధ రగురామ్ అనే వ్యక్తి బతికుండగానే చనిపోయినట్లు డెత్ సర్టిఫికెట్ సృష్టించి అతని ప్లాటును ఉపేందర్ అనే వ్యక్తికి అమ్మి మోసం చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ కేసులో నిందితులకు సహకరించిన కార్తీక్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలోని శ్రీలాపార్క్‌ప్రైడ్ వెంకటేశ్వరస్వామి ఆలయం, కూకట్‌పల్లి స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్ వరసిద్ధి వినాయక ఆలయాల్లో శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. వందలాది మంది భక్తులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి వ్రతంలో పాల్గొన్నారు. కథలు విని భక్తితో పరవశించిపోయారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.



ఆలయంలో నిర్వహించిన లక్ష దీపోత్సవం దృశ్యం

కనుల పండువగా లక్ష దీపోత్సవం

ఖేల్‌కాలనీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం ఏకాదశి పర్వ దినం సందర్భంగా బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థానంలో లక్ష దీపోత్సవం కనుల పండువగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణమంతా దీపాల వెలుగులతో మెరిసిపోయింది. నిత్యపూజలలో పాటు లక్ష్మీనరసింహ స్వామి, యోగేశ్వర ఆలయం, జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా మురళీకృష్ణ స్వామి దేవాలయం, కంచి కామాక్షి అమ్మవారి ఆలయం, సుబ్రహ్మణ్య స్వామి ఆలయం, అయ్యప్పస్వామి ఆలయాల్లో విశేష పూజలు జరిగాయి.

నేడు కమ్మ సంఘం కార్తీక వన భోజనాలు

హైదర్‌నగర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమ్మ సంఘం సమన్వయకర్త పిన్నమనేని రాధాకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం కోసం మియాపూర్ మెట్రో స్టేషన్ పక్కన మహీంద్రా షోరూం వెనుక ఉన్న స్థలంలో ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు కొనసాగుతుందని, వివిధ రంగాలకు చెందిన కమ్మ ప్రముఖులు ప్రసంగిస్తారని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ వన భోజనాల్లో కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ కాలనీ, మియాపూర్, ప్రగతినగర్‌తో పాటు పరిసర ప్రాంత కాలనీవాసులు పాల్గొని విజయవంతం చేయాలని కమ్మసంఘం సభ్యులు నిమ్మగడ్డ తిలక్, కిలారు శ్రీనివాసబాబు, వేజెండ్ల కిషోర్‌బాబు, వేమూరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి లక్ష్మి, నారాయణ కోరారు.



సంకీర్తన చేస్తున్న బాలవికాస్ విద్యార్థులు

సత్యసాయి శతజయంతి ఉత్సవాలు ప్రారంభం

ఖేల్‌కాలనీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని సత్యసాయి మందిరంలో శనివారం సత్యసాయి శతజయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిత్య సేవలతో పాటు విశేష కార్యక్రమాలు నిర్వహించారు. ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, వేద పారాయణం తదితర కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం బాలవికాస్ పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా శివారు వాడల్లో చీరలు, దుప్పట్లను పంపిణీ చేశారు. శతజయంతి వేడుకల సందర్భంగా బాబా మందిరాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఆదివారం నిత్యపూజలు, సాయిగాయత్రి పారాయణంతో పాటు రథోత్సవం జరగనుంది.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఏకాదశి పూజలు

ఖేల్‌కాలనీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం, ఏకాదశి పర్వదినం సందర్భంగా బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని అభిషేక లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శనివారం విశేష పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకుడు భార్గవ్ ఆధ్వర్యంలో స్వామివారి మూలవిగ్రహానికి విశేష ఫలపంచామృతాభిషేకం, అర్చనలు నిర్వహించారు. లక్ష్మీ అమ్మవారికి సుగంధ పుష్పాలతో పుష్పార్చన చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.



పుష్పాలంకరణలో దర్శనమిచ్చిన లక్ష్మీనరసింహ స్వామి



రుద్రాభిషేకంలో పాల్గొన్న భక్తులు

రామాలయంలో విశేష పూజలు

ఖేల్‌కాలనీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కార్తీక ఏకాదశి పర్వదినం సందర్భంగా బీహెచ్‌ఈఎల్ ఎంఐజీకాలనీలోని రామాలయంలో విశేష పూజలు జరిగాయి. దేవాలయ ప్రాంగణంలోని శివలింగం వద్ద ఉదయం సంకల్పం, గణపతిపూజ, మహాన్యాసం, మహామృత్యుంజయ పాశుపత రుద్రాభిషేకం, సంతాన పాశుపత రుద్రాభిషేకం, సుబ్రమణ్య పాశుపత రుద్రాభిషేకం, నవగ్రహ అభిషేకం తదితర విశేష అభిషేకాలు జరగగా వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం హరేరామ హరేకృష్ణ కీర్తనలు, దామోదర హారతి, కీర్తనలు జరిగాయి. దేవాలయ కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

నకిలీ డెత్ సర్టిఫికెట్‌తో ప్లాట్ రిజిస్ట్రేషన్

- కబ్జాకు యత్నం.. అరెస్టు

ఉప్పల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): నకిలీ డాక్యుమెంట్లతో ప్లాటును రిజిస్ట్రేషన్ చేయించుకొని కబ్జా చేసేందుకు యత్నించిన ముఠా సభ్యులను ఉప్పల్ పోలీసులు శుక్రవారం రాత్రి అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు. ఉప్పల్ పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్బీ నగర్ కొత్తపేటలో నివాసముండే విజయకుమారికి 1993లో తన పుట్టింటివారు కట్నం కింద ఉప్పల్ సాయిబాబా కాలనీలో 200 గజాల ప్లాటును బహుమతిగా ఇచ్చారు. ఖాళీగా ఉన్న ఆ ప్లాటుపై కబ్జా దారుల కన్ను పడింది. పథకం ప్రకారం ప్లాటు యజమాని చనిపోయినట్లుగా నకిలీ డెత్ సర్టిఫికెట్ తయారుచేసి ఆమెకు వారసురాలిగా ఆమె కూతురు రమ్య ఉన్నట్లుగా నకిలీ వ్యక్తిని సిద్ధం చేసి ఆమె పేరుతో వారసురాలి సర్టిఫికెట్ తయారు చేశారు. రమ్య నుంచి ఆ ప్లాటును ఉప్పల్‌కు చెందిన రచల వెంకటరమణ పేరు మీదకు ఆ తర్వాత రంగ సతీష్‌గౌడ్ పేరు మీదకు ఉప్పల్ సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించారు. ఆ ప్లాటులో మరో 100 గజాల స్థలాన్ని చాకలి లక్ష్మీదేవికి అమ్మారు. దీంతో ఆమె ప్లాటు వద్దకు వెళ్లే సరికి ప్లాటు అసలు యజమాని అక్కడకు చేరుకోవడంలో తాను మోసపోయిన విషయాన్ని తెలుసుకొని న్యాయం కోసం ఆమె ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసి ముగ్గురి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. ఇదే ముగ్గురు కలిసి గతంలో అనురాధ రగురామ్ అనే వ్యక్తి బతికుండగానే చనిపోయినట్లు డెత్ సర్టిఫికెట్ సృష్టించి అతని ప్లాటును ఉపేందర్ అనే వ్యక్తికి అమ్మి మోసం చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ కేసులో నిందితులకు సహకరించిన కార్తీక్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



అరెస్టైన నిందితులు

మారిన లెక్కలు..



బీఆర్ఎస్‌కు పట్టున్న సెంటర్‌లో కాంగ్రెస్‌కు భారీ మెజారిటీ

ఓట్లు రాబట్టుకోవడంలో సక్సెస్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలను సమీక్షించుకుంటున్న పార్టీలు

బంజారాహిల్స్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): ఏ తరహా ఎన్నికలు వచ్చినా ప్రజలు తీర్పు విభిన్నంగా ఉంటుంది. పరిస్థితులకు అనుగుణంగా ప్రజలు అభ్యర్థుల వైపు మొగ్గు చూపిస్తుంటారు. తాజా ఉప ఎన్నికల్లో కూడా ఇదే జరిగింది. స్థాధారణ అసెంబ్లీ ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలవుతుంది. యేడాదిన్నర క్రితం పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. కానీ అప్పటి ఓటింగ్‌కు ప్రస్తుతం జరిగిన ఓటింగ్‌కు చాలా తేడాలున్నాయి. అప్పుడు ఆ పార్టీలను ఆదరించిన ఓటర్లు ఈ ఎన్నికల్లో ఛీ కొట్టారు. కొన్నిచోట్ల మెజారిటీలో కూడా చాలా వ్యత్యాసాలు వచ్చినట్టు గణాంకాలను బట్టి తెలుస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్‌కు ప్రతీ సెంటర్‌లో భారీ మెజారిటీ అప్పగించిన ప్రజలు ప్రస్తుత ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపించారు. బీఆర్ఎస్ ఏ ఒక్క డివిజన్‌లో కూడా పట్టు నిలుపుకోలేకపోయింది. చివరకు బోరబండ బీఆర్ఎస్ వైపు ఉంటుందని అందరూ భావించారు. కానీ అక్కడ లెక్కలు తారుమారయ్యాయి. ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చినన్ని ఓట్లు కూడా రాబట్టుకోలేక బీజేపీ చతికిల పడింది.



ఏడింటా పైచేయి

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఏడు డివిజన్‌లు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో వీటన్నింటిలో బీఆర్ఎస్ పై చేయి సాధించింది. కాంగ్రెస్ రెండవ స్థానం, బీజేపీ మూడో స్థానంలో నిలిచాయి. అయితే ఈ ఎన్నిక అనంతరం ఆరునెలలకు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని డివిజన్‌లలో బీఆర్ఎస్ మూడో స్థానానికి పడిపోయింది. అప్పటి రాజకీయ సమీకరణాల నేపథ్యంలో నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్‌కు భారీగా ఓట్లు వేశారు. అలాగే బీజేపీకి రెండో స్థానం కట్టబెట్టారు. కాంగ్రెస్‌కు సుమారు 88 వేల ఓట్లు రాగా బీజేపీకి ఏకంగా 68 వేల ఓట్లు వచ్చాయి. కానీ ప్రస్తుత ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి ప్రభావం చూపించగలిగింది. ఏడు డివిజన్‌లలో తనకు తిరుగు లేదని నిరూపించింది. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టున్న అన్ని కేంద్రాల్లో భారీ మెజారిటీ సాధించడంలో సఫలీకృతం అయింది. ఎంతలా అంటే ఏ తరహా ఎన్నికలు వచ్చినా అభ్యర్థి 21,000 మెజారిటీకే పరిమితమయ్యారు. కానీ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏకంగా 24,729 మెజారిటీ సాధించగలిగింది.

బీఆర్ఎస్, బీజేపీలో అంతర్మథనం

ఉప ఎన్నికల్లో అనూహ్య రీతిలో ఓటమి పాలవడంతో బీఆర్ఎస్, బీజేపీలో అంతర్మథనం మొదలైంది. కింది స్థాయి నాయకులు ఓటమికి గల కారణాలపై విశ్లేషించుకునే పనిలో పడ్డారు. వాస్తవానికి పార్లమెంట్ ఎన్నికల్లోనే బీఆర్ఎస్ హవా తగ్గడంపై పార్టీలో కొన్ని గుసగుసలు వినిపించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైపు ప్రజలు మొగ్గు చూపించారు కానీ బీఆర్ఎస్‌కు నష్టమేమీలేదని సీనియర్లు కొట్టి పాడేశారు. ఇప్పుడు ఆ నిర్లక్ష్యమే కొంప ముంచిందని నాయకులు అంటున్నారు. పార్టీకి సారథ్యం వహిస్తున్న నేత మరణం ఇలా ఇబ్బందుల్లోకి నెడుతుందని ఊహించలేదని కార్యకర్తలు వాపోతున్నారు. ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో గౌరవ ప్రదమైన 25,000 ఓట్లు తెచ్చుకున్న బీజేపీ పార్లమెంట్ ఎన్నికల్లో సుమారు 68 వేల ఓట్లు సాధించింది. ప్రస్తుత ఉప ఎన్నికల్లో ఈ తరహా ఓట్లపై ఆశలు పెట్టుకుంది. కానీ ఉప ఎన్నికల్లో బీజేపీ తీరును ఓటరు తప్పు పట్టాడు. దీంతో కనీసం డిపాజిట్టు కూడా దక్కించుకోలేకపోయింది.

డివిజన్‌ల వారీగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు పడిన ఓట్లు

	కాంగ్రెస్	బీఆర్ఎస్	బీజేపీ	మెజారిటీ
షేక్‌పేట	15,018	13,078	2,373	1,940
ఎర్రగడ్డ	13,828	11,721	2,938	2,107
బోరబండ	14,729	12,247	2,062	2,482
రహ్మత్‌నగర్	21,553	15,528	2,459	6,025
వెంగళరావునగర్	13,039	8,857	2,733	4,182
యూసుఫ్‌గూడ	13,082	8,109	2,442	4,973
సోమాజిగూడ	7,696	4,694	2,034	3,002

పనిచేసిన స్థానికం

నవీన్‌యాదవ్‌కు టికెట్టు కేటాయింపు విషయంలో కాంగ్రెస్‌లోనే అనేక మంది వ్యతిరేకించారు. తండ్రిపై కేసులు ఉన్నాయంటూ అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. కానీ సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం నవీన్ వైపే మొగ్గు చూపించారు. అధిష్ఠానాన్ని ఒప్పించి టికెట్టు ఇప్పించగలిగారు. అయితే ప్రతిపక్షాలు తండ్రి కేసులను పదే పదే చూపిస్తూ వ్యక్తిత్వంపై దాడి చేశారు. అయినప్పటికీ స్పందించని నవీన్ తాను స్థానికుడిని.. సౌమ్యుడిని అనేది తెలిసేలా ప్రచారం చేశాడు. స్థానికం అనే అంశం అతనికి కలిసి వచ్చింది. మొదట అందరూ ప్రతిపక్ష వాదనతో ఏకీభవించిన మన పిల్లగాడే కదా అన్న ధోరణి కనబర్చారు. చివరకు అతని వైపు మొగ్గు చూపించారు. అసెంబ్లీకి మార్గం సుగమం చేశారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళినగర్ కాలనీకి చెందిన మదపతి దివ్యకు మంజూరైన రూ.2.75లక్షల సీఎం రీలీఫ్ ఫండ్ పత్రాలను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని, అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్రిక్ శ్రీనివాస్, అనిల్ కావూరి, జిల్లా గణేష్, ఎల్లం నాయుడు, శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్

సమస్యలు పరిష్కరించాలని వినతి..

కొండాపూర్ డివిజన్ మాధవహిల్స్ కాలనీ వాసులు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీని వివేకానందనగర్‌లోని ఆయన కార్యాలయంలో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరలో కాలనీలో పర్యటిస్తానని, రోడ్డు పనులను ప్రారంభిస్తామని చెప్పారు. కాలనీలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, అవసరం ఉన్న చోట రోడ్లు, యూజీడీ పైపులైను ఏర్పాటు చేస్తామని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటేష్, రమేష్, చందు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

హైదరాబాద్ సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్ తరాల బాగుకోసం పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు. రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు' అంశంపై శనివారం జేఎన్‌టీయూలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై ఎన్నో అవగాహన కార్యక్రమాలు జరిగాయని, ఇకపై 'వాక్ టు యాక్షన్ మోడల్‌'తో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రధానంగా విశ్వవిద్యాలయాల్లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లు ఏర్పాటు చేసి పర్యావరణాన్ని మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చలు, పరిశోధనలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. 2047 నాటికి లక్ష్యాలను సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగేంద్ర మాట్లాడుతూ.. తెలంగాణ అంతటా వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఎస్‌డీజీ ల్యాబ్‌లు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటు చేసేందుకు ఉన్నత విద్యామండలి, జేఎన్‌టీయూతో కలిసి పనిచేస్తామన్నారు. అనంతరం రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ ఇటీవల నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన వాక్‌థాన్‌లో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కామాక్షిప్రసాద్, పర్యావరణ వేత్తలు పాల్గొన్నారు.



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న బాలకిష్టారెడ్డి.. వేదికపై రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగేంద్ర తదితరులు


వాహనాల దొంగ అరెస్ట్

మియాపూర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): రాత్రి వేళల్లో ఇండ్లు, బార్ షాప్, పార్కింగ్ ప్రాంతాలలో వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. డీఐ రమేష్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ న్యూ హఫీజ్‌పేట్ ప్రేమ్‌నగర్ కాలనీకి చెందిన ఉప్పాలా ఆనంద్ అలియాస్ అనంతి(35) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతడు 2011 నుంచి వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్నాడు. సైబారాబాద్, సంగారెడ్డి పరిధిలోని చందానగర్, మియాపూర్, షాద్‌నగర్, రాజేంద్రనగర్, బాచుపల్లి, అమీన్‌పూర్, ఆర్‌సీ పురం, పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆనంద్‌పై 25 కేసులు నమోదయ్యాయి. పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. ఈ క్రమంలో మియాపూర్‌లోని ఓ బార్‌లో ఈ నెల 12న తెల్లవారుజామున పైకప్పు కట్ చేసి లోపలికి చొరబడ్డాడు. రూ.5 వేలు నగదు, 5 మద్యం సీసాలు ఎత్తుకెళ్లాడు. బార్ యజమాని ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆనంద్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనానికి పాల్పనట్లు అంగీకరించాడు. ఆనంద్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. చోరీ సమయంలో మాస్క్ వేసుకొని బార్‌లోకి చొరబడిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. దొంగ కదలికలు, కాలి బొటన వేలి ఆధారంగా దొంగను కనిపెట్టిన హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్‌కుమార్‌ను ఏసీపీ శ్రీనివాస్ కుమార్, సీఐ శివప్రసాద్ అభినందించారు.

ఈవీఎంల ట్యాంపరింగ్‌తోనే బిహార్‌లో గెలుపు

- బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలి
- ఆర్‌పీఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ యశ్వంత్ అంబేద్కర్

బర్కత్‌పుర, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయడం వల్లనే బిహర్ ఎన్నికల్లో ఎన్‌డీఏ విజయం సాధించిందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (భీమ్‌రావ్ అంబేడ్కర్) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ భీమ్‌రావు యశ్వంత్ అంబేడ్కర్ ఆరోపించారు. ఈవీఎంలను రద్దు చేసి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆధార్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని ప్రజా స్వామ్య విలువలను పరిరక్షించడానికి ఈవీఎంలను రద్దు చేయాలనే డిమాండ్‌తో దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నామని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా డిసెంబర్‌లో ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ బహిరంగ సభ, జనవరి 3న హైదరాబాద్‌లో, నవంబర్ 21న చెన్నైలో సభలు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఆధార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శేషగిరి రావు గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణలో సామాజిక న్యాయం సాధించడానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ బీసీలు ఏకమై బహుజన రాజ్యాన్ని స్థాపిస్తామన్నారు. ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. గాలి వినోద్‌కుమార్, ఆధార్ పార్టీ నేతలు బుడ్డయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ భీమ్‌రావ్ యశ్వంత్ అంబేడ్కర్‌ను సత్కరిస్తున్న ఆధార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శేషగిరి రావు గౌడ్ తదితరులు

సైబరాబాద్‌లో 140 డెకాయ్ ఆపరేషన్లు

హైదరాబాద్ సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో 140 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి పలువురిని అదుపులోకి తీసుకున్నామని సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె.సృజన తెలిపారు. సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 14 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని, పబ్లిక్ ప్రదేశాల్లో మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన 87 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 82 మందిపై పిటీ కేసులు నమోదు చేయగా, మిగిలిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించామని డీసీపీ తెలిపారు. మహిళల నుంచి వచ్చిన 14 ఫిర్యాదులను షీ టీమ్స్ తీసుకొని, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ల ద్వారా భార్యాభర్తల మధ్య ఉన్న వివాదాలను పరిష్కరించామని, సుమారు 28 కుటుంబాలకు కౌన్సెలింగ్ నిర్వహించి కలిసి ఉండేలా కృషి చేశామని చెప్పారు. అవగాహన కార్యక్రమాల్లో భాగంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీమ్స్‌ల నుంచి 304 మంది పాల్గొన్నారు. మానవ అక్రమ రవాణా (హ్యూమన్, చైల్డ్ ట్రాఫికింగ్), ఈవ్ టీజింగ్, సామాజిక మాధ్యమాల్లో వేధింపులు, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మికత్వం, స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్, సైబర్ మోసాలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

ఏఐ నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలి

- ఓయూ జాతీయ సదస్సులో వక్తలు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్ తరాలకు ఏఐ లిటరసీ అవసరమని, బోధకులు కూడా ఏఐ నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ మైనారిటీస్ సెల్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా "ట్రాన్స్‌ఫార్మింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ ఇన్ ది ఎరా ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్" అనే అంశంపై శనివారం జాతీయ సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మాజీ ఐఏఎస్ డా.ఎ.అశోక్, హెచ్‌సీయూ ప్రొఫెసర్ సల్మాన్ అబ్దుల్ మొయిజ్, వి-ఇన్‌స్పైర్ సీఈఓ డా. అబ్దుల్‌వాసీ మొహమ్మద్ ముఖ్య అతిథులగా హాజరై మాట్లాడారు. విద్యారంగంలో జరుగుతున్న డిజిటల్ మార్పులు, అంతర్జాతీయ అనుసంధానం, ఏఐ ప్రభావం నేపథ్యంలో నూతన విద్యా విధానాలు సమాజానికి, విద్యార్థులకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. సదస్సులో 150 మంది పైగా అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. యూసీఎస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. ప్రభాకర్, విద్యా నిపుణురాలు మోసీనా మీర్జా, డైరెక్టర్లు ప్రొఫెసర్ మల్లప్ప లింగప్ప, ప్రొఫెసర్ ఐ.డైసీ, డా.జి.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న బాలకిష్టారెడ్డి, వేదికపై రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగేంద్ర తదితరులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

● ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

హైదరాబాద్ సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్ తరాల బాగు కోసం పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు. రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు' అంశంపై శనివారం జేఎన్‌టీయూలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై ఎన్నో అవగాహన కార్యక్రమాలు జరిగాయని, ఇకపై 'వాక్ టు యాక్షన్' మోడల్‌తో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రధానంగా విశ్వవిద్యాలయాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటు చేసి పర్యావరణాన్ని మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చలు, పరిశోధనలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. 2047 నాటికి లక్ష్యాలను సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగేంద్ర మాట్లాడుతూ.. తెలంగాణ అంతటా వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఎస్‌డీజీ ల్యాబ్‌లు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటు చేసేందుకు ఉన్నత విద్యామండలి, జేఎన్‌టీయూతో కలిసి పనిచేస్తామన్నారు. అనంతరం రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ ఇటీవల నెక్లెస్ రోడ్డులోనిర్వహించిన వాక్‌థాన్‌లో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కామాక్షిప్రసాద్, పర్యావరణవేత్తలు పాల్గొన్నారు

పీజేఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు

●ఎన్‌ఎస్‌యూఐ నేత సాయికుమార్ పటేల్

జీడిమెట్ల, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అనేక బస్తీలను పీసీసీ మాజీ అధ్యక్షుడు పీజేఆర్ ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన చేసిన అభివృద్ధి ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని ఎన్‌ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర మాజీ జనరల్ సెక్రెటరీ సాయికుమార్ పటేల్ అన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందినందుకు జగద్గిరిగుట్టలోని పీజేఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి సాయికుమార్ పటేల్ పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. అనంతరం బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగయ్య, అశోక్, రాజు, పరశురామ్, మల్లేష్, యూసూఫ్, యాదగిరి, నవీన్, పీజేఆర్ అభిమానులు పాల్గొన్నారు.



పీజేఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సాయికుమార్‌పటేల్

నేడు బ్రాహ్మణ వనభోజనాలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం బ్రాహ్మణ సేవాసంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం కేపీహెచ్‌బీలో కార్తీక వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ప్రతినిధి కోదండ రామయ్య తెలిపారు. ఏడోఫేజ్‌లోని గౌరీ సహిత నీలకంఠేశ్వర, పెద్దమ్మతల్లి ఆలయాల మధ్య ఉన్న స్థలంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కుల సభ్యుల సమావేశం, వనభోజనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. బ్రాహ్మణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



జాతీయ సదస్సుకు హాజరైన అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు

ఏఐ నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలి

●ఓయూ జాతీయ సదస్సులో వక్తలు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్ తరాలకు ఏఐ లిటరసీ అవసరమని, బోధకులు కూడా ఏఐ నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలని నిపుణులు అభిప్రాయపడ్డారు. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ మైనార్టీస్ సెల్ ఆధ్వర్యంలో "ట్రాన్స్‌ఫార్మింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ ఇన్ ది ఎరా ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్" అనే అంశంపై శనివారం జాతీయ సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మాజీ ఐఏఎస్ డా.ఎ.అశోక్, హెచ్‌సీయూ ప్రొఫెసర్ సల్మాన్ అబ్దుల్ మొయిజ్, వి-ఇన్‌స్పైర్ సీఈఓ డా. అబ్దుల్‌వాసీ మొహమ్మద్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యారంగంలో జరుగుతున్న డిజిటల్ మార్పులు, అంతర్జాతీయ అనుసంధానం, ఏఐ ప్రభావం నేపథ్యంలో నూతన విద్యా విధానాలు సమాజానికి, విద్యార్థులకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. సదస్సులో 150 మంది పైగా అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. 50 కంటే ఎక్కువ పరిశోధనా పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో యూసీఎస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.ప్రభాకర్, విద్యా నిపుణురాలు మోసీనా మీర్జా, డైరెక్టర్లు ప్రొఫెసర్ మల్లప్ప లింగప్ప, ప్రొఫెసర్ ఐ.డైసీ, డా.జి.ఉపేందర్, మైనార్టీస్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ హమీదా పాల్గొన్నారు.

లీకేజీలతో తాగునీరు వృథా

●నివారణ చర్యలు చేపట్టని అధికారులు

పేట్‌బషీరాబాద్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : జలమండలి అధికారుల నిర్లక్ష్యం కారణంగా తాగునీరు రోడ్డు పాలవుతోంది. జీడిమెట్ల డివిజన్‌లోని కుత్బుల్లాపూర్ గ్రామం వేణుగోపాల స్వామి ఆలయం సమీపంలో వాల్వ్‌లో నుంచి తాగునీరు వచ్చినప్పుడల్లా నీరు లీకవుతోందని, సిబ్బందికి, అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. తాగునీటిని వదిలినప్పుడు వాల్వ్‌లో మిగిలిపోయిన నీరు మళ్లీ వదిలినప్పుడు ఇళ్లకు సరఫరా అవుతోందని, కలుషితమైన ఆ నీటిని తాగలేకపోతున్నా మని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల జలమండలి కుత్బుల్లాపూర్ జీఎంగా బాధ్యతలు చేపట్టిన అధికారి కుత్బుల్లాపూర్ సెక్షన్‌ల పరిధిలో పర్యటించక పోవడంతో కింది స్థాయి సిబ్బంది లీకేజీలను పట్టించుకోవడంలేదని, అధికారి అలసత్వంతోనే జీడిమెట్ల ప్రాంతంలో అత్యధికంగా వాల్వ్‌ల నుంచి నీరు వృథాగా పోతున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి లీకేజీలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.



లీకవుతున్న తాగునీరు

షెల్టర్లు లేక ప్రయాణికుల అవస్థలు

● ఎండ, వానకు తడుస్తూ స్టాప్‌ల్లో బస్సుల కోసం ఎదురు చూపులు

● పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

కుత్బుల్లాపూర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : బస్సు చార్జీలను పెంచుతున్న ఆర్టీసీ అధికారులకు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలనే ధ్యాస ఉండటం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రధాన బస్టాండ్‌లలో గతంలో షెల్టర్లు ఉండేవి. కానీ ఇటీవల వాటన్నింటిని అధికారులు తొలగించారు. ఆ ప్రాంతంలో కొత్త వాటిని నిర్మించకుండా వదిలేశారు. దీంతో నిత్యం వేలాది మంది ప్రయాణికులు బస్సుల్లో ప్రయాణించేందుకు అక్కడికి వచ్చి నీడ లేక ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల కోసం ఎదురు చూస్తూ కూర్చోవడానికి కూడా బెంచీలు లేక, ఎండలో నిలబడలేక కళ్లు తిరిగి పడిపోతున్నారని పలువురు వాపోతున్నారు. చార్జీలను పెంచేందుకు చూపుతున్న శ్రద్ధను ప్రయాణికుల బాగు కోసం మాత్రం ఏమాత్రం శ్రద్ధ చూపడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు.



షాపూర్‌నగర్‌లో షెల్టర్ లేక రోడ్డు పక్కన ఎండలో నిల్చున్న ప్రయాణికులు

షెల్టర్లు లేని ప్రాంతాలు

జీడిమెట్ల పారిశ్రామికవాడ షాపూర్‌నగర్‌లోని శుభం హోటల్ సమీపంలో బస్ షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా చింతల్ గణేష్‌నగర్‌లోని కాకతీయ బ్యాంకు వద్ద షెల్టర్ చిన్నగా ఉంది. సూరారం సాయిబాబానగర్, బహదూర్‌పల్లిలోనూ షెల్టర్‌లు లేవు. సుచిత్ర నుంచి కొంపల్లి వరకు సుమారు 10 బస్ స్టాప్‌లు ఉన్నాయి. వీటిలో ఐదు ప్రాంతాల్లో షెల్టర్లు సరిగా లేవు. కొన్ని ఉన్నా.. అవి తడకలతో వేసిన తాత్కాలిక షెల్టర్లు మాత్రమే. సంబంధిత అధికారులు స్పందించి షెల్టర్లను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



చింతల్ గణేష్‌నగర్‌లో షెల్టర్ చిన్నగా ఉండడంతో రోడ్డుపై బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

స్పందించని డీఎం ఈవిషయంపై వివరణ కోరేందుకు జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులుకు ఆంధ్రజ్యోతి ప్రతినిధి ఫోన్ చేయగా స్పందించలేదు.

నకిలీ డెత్ సర్టిఫికెట్‌తో ప్లాట్ రిజిస్ట్రేషన్

●ముగ్గురు నిందితుల అరెస్ట్

ఉప్పల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): నకిలీ డాక్యుమెంట్లతో ప్లాటును రిజిస్ట్రేషన్ చేయించుకొని కబ్జా చేసేందుకు యత్నించిన ముఠా సభ్యులను ఉప్పల్ పోలీసులు శుక్రవారం రాత్రి అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు. ఉప్పల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎల్బీనగర్ కొత్తపేటలో నివాసముండే వియజ కుమారికి 1993లో తన పుట్టింటివారు కట్నం కింద ఉప్పల్ సాయిబాబా కాలనీలో 200 గజాల ప్లాటును ఇచ్చారు. ఖాళీగా ఉన్న

ఆ ప్లాటుపై కబ్జా దారుల కన్నుపడింది. పథకం ప్రకారం.. ప్లాటు యజమాని చనిపోయినట్లుగా నకిలీ డెత్ సర్టిఫికెట్ తయారుచేసి ఆమెకు వారసురాలిగా ఆమె కూతురు రమ్య ఉన్నట్లుగా నకిలీ వ్యక్తిని సిద్ధం చేసి, ఆమె పేరుతో వారసురాలి సర్టిఫికెట్ తయారు చేశారు. రమ్య నుంచి ఆ ప్లాటును ఉప్పల్‌కు చెందిన రచల వెంకట రమణ పేరు మీద, ఆ తర్వాత రంగ సతీష్‌గౌడ్ పేరు మీద ఉప్పల్ సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించారు. ఆ ప్లాటులో మరో 100 గజాల స్థలాన్ని చాకలి లక్ష్మీదేవికి అమ్మారు. దీంతో ఆమె ప్లాటు వద్దకు వెళ్లే సరికి ప్లాటు అసలు యజమాని అక్కడికి చేరుకోవడంలో తాను మోసపోయిన విషయాన్ని తెలుసుకొని న్యాయం కోసం ఆమె ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. ఈ ముగ్గురు నిందితులు గతంలో అనురాధ రగురామ్ అనే వ్యక్తి బతికుండగానే చనిపోయినట్లు డెత్ సర్టిఫికెట్ సృష్టించి అతని ప్లాటును ఉపేందర్ అనే వ్యక్తికి అమ్మినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ కేసులో నిందితులకు సహకరించిన కార్తీక్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

వీధి కుక్కల తరలింపు

పేట్‌బషీరాబాద్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని పలు కాలనీల్లో వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. నడుచుకుంటూ వారిని వీధి కుక్కలు ఇటీవల కరవడంతో స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో శనివారం ఉదయం నుంచి జీడిమెట్ల డివిజన్‌లోని వసంతవిహార్, హెచ్‌ఏఎల్ రాఘవేంద్ర కాలనీల్లో



నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిపై దాడి చేస్తున్న వీధికుక్క (సీసీ కెమెరాలో నమోదైన దృశ్యం)



వీధి కుక్కలను పట్టుకెళ్తున్న సిబ్బంది

సిబ్బంది వీధి కుక్కలను పట్టుకెళ్లారు. అయితే, రాఘవేంద్ర కాలనీలో కుక్కలకు రోజు అన్నం పెడుతున్న ఓ జంతు ప్రేమికురాల ఎందుకు పట్టుకెళ్తున్నారని సిబ్బందిని నిలదీశారు. దీంతో కలుగజేసుకున్న స్థానికులు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వారితో పాటు చిన్నారులపైన దాడి చేస్తున్నాయని, కుక్కలపై ప్రేమ ఉంటే మీ ఇంటి ఆవరణలో పెంచుకోవాలని జంతు ప్రేమికురాలికి సూచించారు. గుంపులుగా తిరుగుతున్న శునకాల వల్ల చిన్నారులు ఇళ్ల నుంచి బయటకి వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని, వీధి కుక్కలన్నింటినీ పట్టుకెళ్లాలని అధికారులను, సిబ్బందికి విజ్ఞప్తి చేశారు.



శ్రీశైలంగౌడ్‌ను ఆహ్వానిస్తున్న అయ్యప్ప స్వాములు

మహాపడిపూజకు ఆహ్వానం

షాపూర్‌నగర్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రుక్మిణి ఎస్టేట్‌కు చెందిన అయ్యప్పస్వాములు శనివారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో కలిశారు. తాము నిర్వహించే 18వ మహాపడిపూజ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రెడీమిక్స్ లారీ ఢీకొని మహిళ మృతి

నిజాంపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): రెడీమిక్స్ కాంక్రీట్ (ఆర్‌ఎంసీ) లారీ ఢీకొని మహిళా ఉద్యోగి మృతి చెందిన ఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నగర శివారులోని నల్లగండ్లలో నివాసముంటున్న ఉదయ్ కిషోర్, చొప్పల్లి తేజస్విని(34) దంపతులు ప్రైవేట్ ఉద్యోగులు. బాచుపల్లిలోని రెడ్డి ల్యాబ్స్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న తేజస్విని రోజూ ఉదయం 8 గంటలకు డ్యూటీకి వెళ్లి సాయంత్రం 6 గంటలకు ఇంటికి తిరిగి వస్తుంది. రోజు మాదిరిగానే శనివారం ఉదయం 8 గంటలకు స్కూటీపై డ్యూటీకి బయలుదేరింది. 8.30 గంటలకు బొల్లారం చౌరస్తా వద్దకు రాగానే వెనుక నుంచి దూసుకొచ్చిన రెడీమిక్స్ కాంక్రీట్ లారీ(టీజీ 15 టీ 1803) ఆమెకు ఎడమవైపు నుంచి ఓవర్ టేక్ చేస్తూ ఢీకొట్టింది. తేజస్వినిపై నుంచి లారీ టైర్లు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న భర్త ఘటనా స్థలానికి చేరుకొని పోలీసుకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ప్రమాదానికి కారణమైన డ్రైవర్ నజీముద్దీన్ మజుందార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్లాట్లు కబ్జా చేసి గుడిసెలు, వాహనాల పార్కింగ్

● కోర్టు ఆదేశాలతో తొలగించిన మున్సిపల్ అధికారులు



ప్రైవేట్ స్థలంలో అక్రమ పార్కింగ్



గుడిసెలు, లారీలను ఖాళీ చేయించిన తర్వాత ఇలా..

దుండిగల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట గ్రామ పరిధిలోని గాయత్రినగర్ గార్డెన్ ప్రాంతంలోని ప్రైవేట్ స్థలంలో అనుమతులు లేకుండా లారీలు, బస్సులు, ట్రక్కులు వంటివి పార్కింగ్ చేయడంతో పాటు వాటి చుట్టూ కొందరు గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. అక్కడ ప్లాట్లు కొనుగోలు చేసినవారు వారిని ఖాళీ చేయించాలని హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి పోలీసుల సహకారంతో వాటిని తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌ను కోర్టు ఆదేశించింది. దీంతో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, సీఐ సతీష్, ఎస్సై రామ్మోహన్‌రెడ్డి, రెవెన్యూ అధికారి నగేష్‌బాబు పోలీసు బందోబస్తు మధ్య జేసీబీల సహాయంతో శనివారం అక్కడ ఉన్న గుడిసెలతో పాటు పార్కింగ్ చేసిన ట్రక్కులు, డీసీఎంలు, లారీలు, బస్సులను తొలగింపజేశారు. అయితే, ఇప్పటి వరకు ఆ భూమి తమదేనని పార్కింగ్ వంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ భూమి తమదేనని, 20 ఏళ్లుగా తాము కబ్జాలో ఉన్నామని, మీరెలా ఖాళీ చేయిస్తారని అధికారులను ప్రశ్నించారు. అయితే, కోర్టు ఆదేశాలతోనే తొలగిస్తున్నామని చెప్పి పోలీసుల బందోబస్తు మధ్య ఆక్రమణలను తొలగించారు.

అడ్డుకోబోతే అట్రాసిటీ కేసులు..

బౌరంపేట గ్రామం సర్వే నెంబర్ 242/పి, 246/పి, 247/పి,248/పి, 249/పి, 250/పి, 251/పి, 252/పి, 254/పి, 268/పిలో కొందరు గతంలో జీపీఆర్ లేఅవుట్ చేశారు. అందులో ప్లాట్లను కొన్నవారు తమ ప్లాట్లు ఎక్కడున్నాయో వెతక్కోవడానికి అవకాశం లేకుండా, ప్లాట్లలోకి వారిని రానీయకుండా కొందరు తమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 15 సంవత్సరాల క్రితమే కబ్జాలను అడ్డుకోబోతే ఈ ప్లాటు తమదేనంటూ చింతల్‌కు చెందిన వారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారు. అప్పటి నుంచి ఆ ప్లాట్లలోకి వెళ్లేందుకు ప్లాట్ల యజమానులు సాహసించ లేదు. అయితే, 50 మందికి పైగా ఉన్న ప్లాట్ల యజమానులు ఈ ఆక్రమణలు, పార్కింగ్‌లపై కోర్టుకెళ్లి సుదీర్ఘ పోరాటం కొనసాగిస్తున్నారు.

సైబరాబాద్‌లో 140 డెకాయ్ ఆపరేషన్లు

హైదరాబాద్ సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో 140 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి పలువురిని అదుపులోకి తీసుకున్నామని సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె.సృజన తెలిపారు. సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 14 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని, పబ్లిక్ ప్రదేశాల్లో మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన 87 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 82 మందిపై పిటీ కేసులు నమోదు చేయగా, మిగిలిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించామని డీసీపీ తెలిపారు. మహిళల నుంచి వచ్చిన 14 ఫిర్యాదులను షీ టీమ్స్ తీసుకొని, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ల ద్వారా భార్యాభర్తల మధ్య ఉన్న వివాదాలను పరిష్కరించామని, సుమారు 28 కుటుంబాలకు కౌన్సెలింగ్ నిర్వహించి కలిసి ఉండేలా కృషి చేశామని చెప్పారు. అవగాహన కార్యక్రమాల్లో భాగంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీమ్స్‌ల నుంచి 304 మంది పాల్గొన్నారు. మానవ అక్రమ రవాణా (హ్యూమన్, చైల్డ్ ట్రాఫికింగ్), ఈవ్ టీజింగ్, సామాజిక మాధ్యమాల్లో వేధింపులు, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మికత్వం, స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్, సైబర్ మోసాలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

నేడు కేపీహెచ్‌బీ కమ్మ సంఘం కార్తీక వనభోజనాలు

హైదర్‌నగర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమ్మ సంఘం సమన్వయకర్త పిన్నమనేని రాధాకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం కోసం మియాపూర్ మెట్రో స్టేషన్ పక్కన మహీంద్రా షోరూం వెనుక ఉన్న స్థలంలో ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు కొనసాగుతుందని, వివిధ రంగాలకు చెందిన కమ్మ ప్రముఖులు ప్రసంగిస్తారని పేర్కొన్నారు.



బీజేపీ సంబురాలు

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట డివిజన్‌లో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ ఇన్‌చార్జి ఎస్.మల్లారెడ్డి, రావుల శేషగిరి, కేశవ్ యాదవ్, సురేష్‌రెడ్డి, గండి రాజు యాదవ్, రమేష్, రాజేందర్‌రెడ్డి, తమిళ్ కుమార్ పాల్గొన్నారు.

- జీడిమెట్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి)



దేవేందర్‌నగర్‌లో సంత జరిగే ప్రాంతం

దేవేందర్‌నగర్‌లో పబ్లిక్ టాయిలెట్స్ లేక ఇబ్బందులు

గాజులరామారం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్ దేవేందర్‌నగర్‌లోని కుత్బుల్లాపూర్ మండల కార్యాలయం రోడ్డులో ప్రతి సోమ, శుక్రవారం సంతలు జరుగుతాయి. ప్రయాణికులతో పాటు మార్కెట్‌కు వచ్చే వారి కోసం గతంలో స్వచ్ఛ టాయిలెట్లను ఏర్పాటు చేశారు. అధికారులు వాటిని ఇటీవల తొలగించారు. వాటి స్థానంలో మరుగుదొడ్లు నిర్మించకపోవడంతో ప్రయాణికులు, సంతకు వచ్చే వారితో పాటు బస్తీలవాసులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా 12 బస్తీలు, 50 వేల జనాభా నివసిస్తుంటారు. ఇక్కడికి వచ్చే వారు కాల, కృత్యాలు తీసుకోవడానికి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని స్వచ్ఛ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

ఇలా గుంతలు తవ్వి వదిలేస్తే ఎలా?

● విద్యుత్ స్తంభాలు నాటేందుకు రోడ్డు పక్కనే తవ్విన అధికారులు

● ప్రమాదాలు జరుగుతాయని స్థానికుల ఆందోళన

కుత్బుల్లాపూర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ ఐడీపీఎల్ చౌరస్తా నుంచి చింతల్ వైపు వెళ్లే రోడ్డులో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతున్న విషయం తెలిసిందే. అయితే ఇటీవల ఐడీపీఎల్ చౌరస్తా సమీపంలోని సాయినగర్ నుంచి చింతల్ బస్టాండ్ వరకు విద్యుత్ అధికారులు భారీ ఇనుప స్తంభాలను నాటించేందుకు గుంతలను తవ్వించి వదిలేశారు. రోడ్డు పక్కనే ఈ గుంతలు ఉండడంతో వాహనదారులు అందులో పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, ఇప్పటికే ట్రాఫిక్ జామ్ అవుతోందని, స్తంభాలను నాటితే మరింత ట్రాఫిక్ జామ్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. రోడ్డుకు దూరంగా స్తంభాలను నాటించాలని, వీలైతే భూగర్భంలో లైన్‌లను వేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



సాయినగర్‌లో రోడ్డు పక్కనే తవ్వి వదిలేసిన గుంత